బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

● ఎమ్మెల్యే మర్రి సతీమణి జమున

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి సతీమణి మర్రి జమున

నాగర్‌కర్నూల్‌టౌన్, అక్టోబర్ 27 : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రి జమున అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పలు వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రికి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకోవాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు చేయూతనిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే పట్టణంలో చేసిన అభివృద్ధే మళ్లీ గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాడూరు, అక్టోబర్ 27 : మండల పరిధిలోని గుంతకోడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పర్వతాలు అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకొని స్థానిక నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ మృతుడి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్‌తో పాటు ఎంపీటీసీ వసంత, కేశవులుగౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి పంపిన రూ.10వేల మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

మాట్లాడుతున్న తాసీల్దార్ ప్రమీల

తాడూరు, అక్టోబర్ 27 : మండలంలోని ఆయా గ్రామాల్లో 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులందరు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ ప్రమీల తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 30వ తేదిలోపు ఓటుహక్కు కోసం ఆన్‌లైన్‌తో పాటు స్థానిక బీఎల్‌వోలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ విషయాలను గ్రామాల్లో అధికారులు ప్రజలకు తెలిసేలా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. 85ఏండ్లు దాటిన దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఉప తాసీల్దార్ మహ్మద్‌అలి, ఆర్ఐ గోపాల కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, ఆపరేటర్ ఖుద్దూస్ తదితరులు ఉన్నారు.

సారా పట్టివేత

తిమ్మాజిపేట, అక్టోబర్ 27 : మండలంలోని పుల్లగిరి పంచాయతీలోని కోడావత్‌తండాకు చెందిన మహిళ వద్ద సారా పట్టుకున్నట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు. తండాకు చెందిన ఓ మహిళ అక్రమంగా విక్రయించేందుకు తీసుకవస్తున్న 10 లీటర్ల సారాను మండల కేంద్రంలో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పకడ్బందీగా నామినేషన్లకు ఏర్పాట్లు చేయాలి

- *సీసీ కెమెరాల ద్వారా నిర్వహించాలి*
- *అభ్యర్థుల వ్యయ వివరాలు పక్కాగా సేకరించాలి*
- *జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్*



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్ నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీవోసీ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్రక్రియ ముగిసేవరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పాటు చేసి ఇతరులను ఎవరిని ప్రవేశించకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు. 11 గంటలకు ముందు, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించొద్దని, నామినేషన్ల స్క్రూటిని ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారనే సమాచారం అభ్యర్థులకు తెలియజేయాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. నామినేషన్ల పూర్తి ప్రక్రియను సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫింగ్ ఆధ్వర్యంలో చేపట్టాలన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. ఎంకోర్ వెబ్సైట్ లో అభ్యర్థుల పూర్తి సమాచారాలతో నామినేషన్లను పొందుపరచాలని సూచించారు. ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు తెలియపరచాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సభ్యులకు ఎవరికైనా ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ముందస్తుగానే తెలియజేసేలా అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ దాఖలైనప్పటినుండి అభ్యర్థుల వ్యయ సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పత్రిక, ఎలక్ట్రానిక్ మధ్యమాల ద్వారా నిర్వహించే ప్రకటనలను ముందస్తు అనుమతి పొందాలని అభ్యర్థులకు తెలపాలన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ముందస్తు సమాచారాలు లేకుండా సభలు సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించే ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఫాం 12 అందజేసి వారి సమాచారాన్ని సేకరించాలన్నారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ ఇంటి నుంచే ఓటు వినియోగించే వారికి ఫాం 12d ని అందజేసి సిబ్బందితో పారదర్శకంగా సీక్రెట్ మెయిన్‌టేన్ చేస్తూ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర అంతర్ జిల్లాల చెక్పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. తనిఖీల్లో సామాన్య ప్రజల నుండి నగదును సీజ్ చేసిన డబ్బులను జిల్లాస్థాయి నోడల్ అధికారుల గ్రీవెన్స్ కు నమోదు చేసుకున్న దరఖాస్తుల సరైన ఆధారాలను పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నగదు వెంటనే విడుదల అయ్యేలా చూడాలని ఆదేశించారు.

విడుదలయ్యే డబ్బుల సమాచారాన్ని సంబంధిత పోలీస్ వారితో తెప్పించుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాను సంబంధిత బీఎల్వోల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు పోలింగ్ కంటే ఐదు ఆరోజు ముందుగానే చేరేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యాలయంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, నాగర్‌కర్నూల్ అచ్చంపేట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వెంకట్‌రెడ్డి, గోపిరాం, జిల్లాస్థాయి ఎన్నికల నోడల్ అధికారులు నర్సింగ్‌రావు, ఉష, శ్రీనివాస్‌బాబు, కలెక్టరేట్ ఎన్నికల సూపరిండెంట్లు జాకీర్ అలీ, చంద్రశేఖర్, కార్తీక్ పాల్గొన్నారు.

ఆదివాసుల గొంతుక కుమ్రం భీం

కుమ్రంభీం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

బిజినపల్లి, అక్టోబర్ 27 : ఆదివాసుల గొంతుక, పోరాట యోధుడు, నిజాంరాజును ఎదిరించిన యోధుడు కుమ్రంభీం వర్ధంతి శుక్రవారం గంగారం పాఠశాలలో నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆకుపచ్చని అడవుల్లో ఉదయించిన గొప్ప యుద్ధ వీరులు పోరాటయోధులు గెరిల్లా యోధులు ఆదివాసీలు అడవిలో పుట్టి పెరిగి అక్కడే చనిపోయే వరకు అడవే ప్రపంచం బతికాడన్నారు. తెల్లదొరలను, నిజాములను, రజాకార్లను, దేశముఖ్ కులను దొర భూస్వాములను పటేల్ పట్వారి ఎదిరించిన గొప్ప పోరాట యోధుడన్నారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజా రాంప్రకాష్, రత్నశేఖర్, రాజప్ప, , ఊర్మిళ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం

బిజినపల్లి, అక్టోబర్ 27 : ప్రమాదవశాత్తు పత్తి దగ్ధమైన ఘటన మండలంలోని వడ్డెమాను గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డెమాన్‌కు చెందిన శాంతయ్య పత్తిపంటను తీసి సంచులను పొలంలో షెడ్డులో నిల్వఉంచారు. కాగా ప్రమాదవశాత్తు పత్తికి నిప్పంటుకొని దగ్ధమైందని తెలిపారు. పొలంవద్దకు వచ్చి గమనించగా కాలిబూడిదైన పంటను చూసి బోరున విలపించారు. ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వ్యక్తి అదృశ్యం

వెంకటయ్య

బిజినపల్లి, అక్టోబర్ 27 : వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలోని వసంతపూర్ గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వసంతాపూర్‌కు చెందిన వెంకటయ్య ఈనెల 26న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పటినుంచి బంధువుల ఇండ్లవద్ద పలు గ్రామాల్లో వెతకారు. ఘటనపై కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాములు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED
★ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండర్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794